# ఈనాడు

కరీంనగర్ 22-7-2019 సోమవారం సిటీ సంపుటి 45 సంచిక 343

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50. పేజీలు 14+12 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi






కుటుంబ విషయానికి వస్తే నా నమ్మకం
కేవలం Splendorపైనే.




Splendor+

India's No.1# Motorcycle

25 YEARS SPECIAL EDITION

HeroMotoCorpIndia @HeroMotoCorp HeroMotoCorpLimited
TheHeroMotoCorp heromotocorp.com

iBS ఇంటిగ్రేటెడ్ బ్రేకింగ్ సిస్టమ్‌తో పాటు | i3S TECHNOLOGY | USB ఛార్జర్ | ట్యూబ్‌లెస్ టైర్లు | INDIA'S FIRST 5 YEAR WARRANTY* *Conditions apply

Regd. Office: Hero MotoCorp Ltd., 34, Community Centre, Basant Lok, Vasant Vihar, New Delhi - 110057,India. CIN: L35911DL1984PLC017354. Phone No.: 011 - 46044100. For further information, contact nearest Hero MotoCorp authorised outlet or call our toll free no.: 1800 - 266 - 0018 or visit us on www.heromotocorp.com. Accessories and features shown may not be part of standard fitment. Always wear a helmet while riding a two wheeler. *Terms & Conditions apply. Benefit is available on all Hero two wheelers upto 125 cc only. #As per cumulative dispatch numbers as on December, 2018. ##Hero Shagun benefit is available through Digital Scratch card only. Gold coin winning customers will be given a voucher which has to be exchanged for physical Gold coin at select Gold outlets that have tied-up with Hero MotoCorp Ltd. which is valid only for 90 days from the day of vehicle purchase. Benefit is available on purchase of any Hero two-wheeler. Both LDP & Shagun benefits are applicable in the States of UP, Uttarakhand, Bihar, Jharkhand, Rajasthan, MP & Chhattisgarh starting from 15th April, 2019 for limited period only. Hero MotoCorp Ltd. reserves the right to withdraw the offers without any prior intimation. The helmet shown here is representative and the actual helmet may vary.

**AUTHORISED DEALERS: HYDERABAD:** Sri Lakshmi Hero, Malakpet: Ph: 7799766408. Saroornagar: Ph: 9246223479. Vanasthalipuram: Ph: 9246223423. Lakshmi Hero, Somajiguda: Ph: 7799766412. Masab Tank: Ph. 9246223413. Venkateshwara Hero, Narayanguda: Ph: 7799766345. Mody Hero, R.P. Road: Ph: 7799766325. Bowenpally: Ph: 27844854. 9885100442. Phoenix Hero, Habsiguda: Ph: 7799766415. Ramanthapur: Ph: 27030336. Nagole: Ph: 24034335. Phoenix Hero - Kushaiguda - 9246824193,Bhongir – 9246394481 Bhanu Hero, Erragadda: Ph: 7799766400. Kukatpally: Ph: 23706999. Phoenix Hero, Hi-tech City: Ph: 7799766355. Hafeezpet: Ph: 7799017976. Dealwel Hero, Nampally: Ph: 7799766416. Asifnagar: Ph: 23536264/65. Krishna Sai Hero, Malkajgiri: Ph: 7799766379. MAREDPALLY - 9849362062Sri Venkanna Hero, Serilingampally: Ph: 9640515185. MEDAK: Sri Venkanna Hero, Patancheru: Ph: 7799766387. Geetha Hero, Suchitra Circle: 9346205550.Delight Hero, Sangareddy: Ph: 7799766365. Sowjanya Hero, Baha-durpura: 9248747804/05 Karimnagar: Bharadwaj Hero, Ph: 7799766341. Devesh Hero, Ph: 7799766346. Ramagundam: Siddhi Sree Vinayaka Hero - Ph: 9817009247. Warangal: Sri Sri Sri Hero, Ph: 7799766330. Sree Vaishnavi Hero, Ph: 7799766351. Nizamabad: Venkateshwara Hero, Ph: 7799766420. Sri Sai Durga Hero, Ph: 7799766405. Adilabad: Chandra Hero, Ph: 7799766397. Mancherial: Balaji Hero, Ph: 7799766326. Delight Hero, Sangareddy: Ph: 7799766365. Khammam: Sri Sri Sri Hero, Ph: 7799766384. Kothagudem: Rajyalakshmi Hero, Ph: 7799766390. Bhadrachalam: Sri Ram Hero, Ph: 7799766409. Nalgonda: Venkataramana Hero, Ph: 7799766404. Miryalguda: Sree Krishna Hero, Ph: 7799766371. Suryapet: Sri Venkata Lakshmi Hero - Ph: 7799766429. DEALERS: Mahabubnagar: Ashvini Hero, Ph: 7799766361, Ashvini Hero (Ext) , Ph: 99491 11933 Gadwal: Meghanath Hero, Ph: 7799766392.

JWT.5421.2019TEL

# సమాచారానికి ప్రచ్ఛన్న సంకెళ్లు

ప్రజలపట్ల మరింత బాధ్యత జవాబుదారీతనాలకు పాలనలో పారదర్శకత ప్రోది చేస్తుందని, దానివల్ల పని సంస్కృతిలో మేలిమి మార్పులు వచ్చి ప్రభుత్వ పథకాలు సత్ఫలితాలు ఇస్తాయంటూ సమాచార హక్కు చట్టం స్ఫూర్తికి నిరుడు మార్చిలో ప్రధాని మోదీ గొడుగు పట్టారు. ఆర్టీఐ చట్టంపై శ్రద్ధ పెట్టినట్లే సక్రమంగా వ్యవహరించడం(యాక్ట్ రైట్లీ)పైనా దృష్టి సారించాలనీ హితబోధ చేశారు. ప్రధాని మాటల్లో మాయా మర్మం ఏదో ఉందని సందేహించినవారి భయాందోళనల్ని నిజం చేస్తూ నిరుడీ రోజుల్లో ఆర్టీఐ సవరణ బిల్లును కేంద్రం ప్రతిపాదించింది. ప్రతిపాదిత సవరణలు చట్టం మౌలిక స్ఫూర్తినే కాలరాస్తాయంటూ విపక్షాలు సహా భిన్న వర్గాల నుంచి నిరసనలు పోటెత్తిన నేపథ్యంలో ఎన్‌డీఏ సర్కారు నాడు వెనక్కి తగ్గింది. తాజాగా అవే ప్రతిపాదనలతో కొత్త బిల్లును కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టడంతో తీవ్రాందోళన వ్యక్తమవుతోంది. సహ చట్టం ద్వారా సేవలను సరళీకరించి, క్రమబద్ధీకరించి, వ్యవస్థీకృతం చేసేందుకంటూ కేంద్రం ప్రతిపాదిస్తున్న సవరణలు- ఉన్న నాలుకను ఊడ్చేందుకే కొండనాలుక్కి మందేస్తున్నట్లుగా ద్యోతకమవుతున్నాయి. కేంద్ర రాష్ట్ర స్థాయుల్లోని సమాచార కమిషన్ల స్వతంత్రత, స్వయంప్రతిపత్తికి ఎలాంటి ముప్పూ వాటిల్లజేయకుండా వాటి సభ్యుల సర్వీసు నిబంధనలు, జీతనాతాలపై నిర్ణయాధికారాన్ని కేంద్రానికి దఖలు పరచడమే తాజా బిల్లు పరమోద్దేశమని సంబంధిత మంత్రి చెబుతున్నారు. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘానికి సమాన స్థాయిలో చట్టబద్ధ సంస్థలైన సమాచార కమిషన్లను పెట్టి, వాటి సారథులకు ఇతర సభ్యులకు పదవీకాలం, జీత భత్యాలు సమకూర్చడం సరికాదన్నవి కేంద్రం చేస్తున్న వాదనలు! తాటి చెట్టు ఎక్కింది దూడ మేత కోసమేనన్న చందంగా కేంద్ర సర్కారు ఎన్ని చెప్పినా, సహ చట్టం స్వతంత్రతపై అది వెను దాడేనని మాజీ కమిషనర్లు, కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. పద్నాలుగేళ్లుగా సహ చట్టం స్ఫూర్తిని అక్షరాలా గాలిలో దీపం చేసిన నేతాగణాల నిర్వాకాల్ని పరికిస్తే- తాజాగా సవరణలతో మరింత చెరుపు జరిగే ప్రమాదాన్ని ఏ మాత్రం తోసిపుచ్చే వీల్లేదు!

సమాచార స్వేచ్ఛ అసలెందుకన్న మౌలిక ప్రశ్నకు 2005లో వెలువడిన రాజపత్రంలోనే సవివర సమాధానం ఉంది. ప్రజాస్వామ్యం మనుగడకు సమాచార పారదర్శకత ఎంతో కీలకం కనుక; అవినీతిని కట్టడి చెయ్యడానికే కాదు, ప్రభుత్వాన్ని దాని విభాగాల్నీ జవాబుదారీ చేస్తుంది కాబట్టి... సమాచార హక్కు పౌరులందరికీ దఖలుపడాలని చట్టం ఆశించింది. బ్రిటిషర్ల కాలం నాటి అధికార రహస్యాల చట్టాన్నే రక్షా కవచంగా మలచుకొని ప్రజల కంటపడకుండా అవినీతి గడ్డి కరిచే నేతాగణాలు బ్యూరోక్రాట్ల అక్రమాల చీకట్లను పటాపంచలు చేసే సమాచార కాంతిపుంజంగా ఆ చట్టాన్ని అశేష జనావళి స్వాగతించింది. అసలు సమాచార సంఘాల స్థాయీ ప్రమాణాలు ఏ తీరుగా ఉండాలన్నదానిపై చట్టం రూపకల్పన దశలోనే విస్తృతంగా చర్చలు జరిగాయి. అర్ధరాత్రి స్వాతంత్ర్యాన్ని పారదర్శకత, జవాబుదారీతనాల వేకువకు తోడ్కొని వెళ్ళే విశిష్ట వ్యవస్థలుగా సమాచార సంఘాలకు స్వతంత్రత, స్వయంప్రతిపత్తి ఉండి తీరాలంటూ వాటికీ ఎన్నికల సంఘంతో సమాన హోదా కల్పించాలన్న ప్రతిపాదనను పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జీతం ఎన్నికల సంఘం సభ్యులకు ఉందని, ఈసీతో సమాన హోదాలో సహ కమిషన్ సభ్యులకు అవే జీతాలు ఉండటం హేతుబద్ధం కాదంటున్న కేంద్ర ప్రభుత్వం- కేంద్ర సమాచార సంఘం ఉత్తర్వుల్ని హైకోర్టులో సవాలు చేసే అవకాశం ఉన్నప్పుడు దానికి సుప్రీం న్యాయమూర్తితో సమాన హోదా ఉండరాదంటోంది. 'రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్లు, కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల ఉత్తర్వుల్నీ హైకోర్టుల్లో సవాలు చేసే వీలున్నందున- ఇప్పుడు కేంద్రం వాదనే ప్రాతిపదికైతే వారందరి హోదాల స్థాయినీ తగ్గించాలి కదా' అన్న సహేతుక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పౌరుల చేతి పాశుపతంగా ఉన్నది ఒకే ఒక చట్టం- దాన్నీ పని కట్టుకొని అరగదీయాలనుకోవడమే దురదృష్టం!

అవినీతి మహిషాసుర మర్దినిగా 2005లో విజయ దశమి నుంచి అమలులోకి వచ్చిన సహ చట్టానికి పురిట్లోనే సంధి కొట్టించే దుస్తంత్రాలు యూపీఏ జమానాలోనే మొదలయ్యాయి. ప్రపంచంలోనే మేలిమి చట్టాన్ని రూపొందించామని భుజకీర్తులు తగిలించుకొన్న నేతాగణాలే- దస్త్రాలపై అధికారులు రాసే అభిప్రాయాలు (ఫైల్ నోటింగ్స్) సహ చట్టం పరిధిలోకి రావంటూ అడ్డగోలు వాదనలతో తెగబడ్డాయి. సహచట్టంపై జన జాగృతి కార్యక్రమాల్ని పూర్తిగా అటకెక్కించి, సమాచార కమిషన్లను రాజకీయ అంతేవాసుల పునరావాస కేంద్రాలుగా మార్చి, కాలానుగుణ నియామకాలు చేపట్టకుండా కమిషన్లను నీరుగార్చి, వాటి తీర్పులపై సమాచార కమిషనర్లనే ప్రతివాదులుగా చేర్చి, కోర్టులకెక్కి- చట్టం స్ఫూర్తిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శాయశక్తులా దెబ్బతీస్తూనే ఉన్నాయి. చట్టప్రకారం సమాచార కమిషనర్లు, ప్రధాన కమిషనర్ నియామకం ఎన్నికల సంఘంలో సభ్యుల నియామక ప్రక్రియ మాదిరిగానే జరగాలని మొన్న ఫిబ్రవరిలో స్పష్టం చేసిన న్యాయపాలిక- నియామక విధానంలో పారదర్శకత తీసుకురావాలని సూచించింది. ఆ ఆదేశాలకు గండికొట్టేలా కేంద్రం ప్రతిపాదిస్తున్న సవరణలతో- సమాచార సంఘాల్లో అరుదుగా వినిపిస్తున్న స్వతంత్ర గళాలూ పంజరంలో చిలుకల్లా మారిపోయే ముప్పు పొంచి ఉంది. అవినీతి మదగజాల పాలిట అంకుశంలా సహ చట్టాన్ని ప్రభావాన్వితం చెయ్యాలంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చొరవ ఏ తీరుగా ఉండాలో వివరించే సంస్కరణల అజెండా భారీగా పోగుపడి ఉంది. దాన్ని గాలికొదిలేసి పౌరుల సమాచార స్వేచ్ఛకే అదృశ్య శృంఖలాలు బిగిస్తే- సర్వే సర్వత్రా అవినీతికి వరద గేట్లు ఎత్తినట్లవుతుంది!

# పట్టువిడుపులతోనే పరిష్కారం

గోదావరి నుంచి కృష్ణాలోకి మిగులు జలాల మళ్లింపుపై రెండు తెలుగు రాష్ట్రాలు ఒకవైపు కసరత్తు చేస్తుండగా, మరోవైపు మిగులు జలాలపై అసలు హక్కు ఎవరిదనే చర్చ ప్రారంభమైంది. తెలంగాణ అవసరాలు తీరిన తరవాతే దీని గురించి ఆలోచించాలన్నది ఒక వాదన. మిగులు జలాలపై దిగువ ఉన్న రాష్ట్రానికే హక్కు ఉంటుందనేది ఇంకో వాదన. రెండూ వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి. కృష్ణా, గోదావరి జల వివాద ట్రైబ్యునళ్ల తీర్పులు; ఆపై మారిన పరిస్థితులు; శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో ఉమ్మడి అవసరాలు; ఎగువ రాష్ట్రాల్లో పెరిగిన వినియోగం... ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. కృష్ణా బేసిన్‌లో మిగులు జలాలను వినియోగించుకొనే స్వేచ్ఛను బచావత్ ట్రైబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కల్పిస్తే, బ్రిజేష్ ట్రైబ్యునల్ తీర్పుతో నికర జలాలకే గండిపడే దుస్థితి ఏర్పడింది. కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టుల కింద ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో గోదావరిలో ఉన్న మిగులు లేదా వరద జలాలను మళ్లించడం ద్వారానే రెండు రాష్ట్రాల్లోని రైతులకు ప్రయోజనం కలుగుతుంది. వాస్తవానికి తెలుగు రాష్ట్రాలకు ఇదేమీ కొత్తకాదు. కేసీ కాలువ, తెలుగుగంగ, గాలేరు-నగరి, తుంగభద్ర... ఇలా పలు ప్రాజెక్టుల ద్వారా ఒక బేసిన్ నుంచి ఇంకో బేసిన్‌కు నీటిని మళ్లించే పని దశాబ్దాల క్రితమే జరిగింది. పోలవరం ద్వారా గోదావరి నీటిని కృష్ణాలోకి మళ్లించే పనికి 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాకపోవడంతో గత తెలుగుదేశం ప్రభుత్వం పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా గోదావరి నుంచి కృష్ణాలోకి నీటిని మళ్లించింది. ఒకే రాష్ట్రంగా ఉన్నప్పుడు ఇలాంటి పథకాలు చేపట్టడానికి ఎలాంటి ఇబ్బందీ లేదు. రెండు రాష్ట్రాల మధ్య కావడం వల్ల అనేక అంశాలు ముందుకొచ్చాయి. గోదావరి నుంచి నీటిని మళ్లించే ప్రాజెక్టులను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చేపట్టవచ్చు, లేదా పరస్పర అవగాహనతో కలిసి చేపట్టవచ్చు. సమస్యంతా మిగులు నీటిని ఎలా వాడుకోవాలి, ప్రవాహం తక్కువగా ఉన్నప్పుడు నికరజలాల కేటాయింపులు ఉన్న ప్రాజెక్టులపై ప్రభావం పడకుండా ఏం చేయాలన్నదే. గోదావరి నీటి వినియోగంపై రెండు రాష్ట్రాలు సానుకూలంగా చర్చించుకొని ఓ అంగీకారానికి రావల్సిన అవసరం ఉంది. వెనకబడిన ప్రాంతాల ప్రయోజనాలకు తగ్గట్లుగా ఇది ఉండాలి. కొన్నేళ్లుగా నాగార్జునసాగర్ ఆయకట్టు తరచూ ఇబ్బందులు ఎదుర్కొంటుంది. దీని గురించీ ఆలోచించాలి. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు ఉమ్మడిగానే ఉన్నాయి. కృష్ణాలో రెండు రాష్ట్రాల అవసరాలు ఈ ప్రాజెక్టుల మీద ఆధారపడి ఉన్నాయి. కాబట్టి రెండు ప్రభుత్వాలు ఓ అవగాహన, అంగీకారంతోనే ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది.

## కృష్ణానదిలో నీళ్లేవి?

కృష్ణా, గోదావరి జల వివాద ట్రైబ్యునళ్ల తీర్పు ప్రకారం మిగులు జలాలు లేదా అదనపు జలాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందుతాయి. ఇప్పుడు దిగువన ఉన్న ఆంధ్రప్రదేశ్‌కా లేక కేటాయింపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కాబట్టి రెండు రాష్ట్రాలకు చెందుతాయా అన్నది చర్చ. ఇందులోనూ కృష్ణాలో వేరు, గోదావరిలో వేరు. కృష్ణానదిలో దిగువన ఆంధ్రప్రదేశ్‌కు ఉండే అననుకూలతల దృష్ట్యా మిగులు జలాలు పూర్తిగా వాడుకొనే స్వేచ్ఛ ఇచ్చింది. గోదావరిలో సబ్ బేసిన్లవారీగా ఎక్కడి నుంచి ఎవరు వాడుకోవాలో పేర్కొంది. బచావత్ ట్రైబ్యునల్ కృష్ణలో మిగిలిన జలాల వినియోగం గురించి స్పష్టత ఇచ్చింది. ట్రైబ్యునల్ తీర్పులోని క్లాజ్ 5(సి) ప్రకారం 75 శాతం నీటి లభ్యత కింద 2,130 శతకోటి ఘనపుటడుగులకు (శ.కో.ఘ.- టీఎమ్‌సీలకు)మించి వచ్చే నీటిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వాడుకోవడానికి అవకాశం ఇచ్చింది. దిగువ ఉన్న ఆంధ్రప్రదేశ్ 75 శాతం నీటి లభ్యతను పూర్తిస్థాయిలో పొందడానికి ఉండే ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని ఈ వెసులుబాటు కల్పించింది. ఖరీఫ్ ఆరంభం కోసం నాగార్జునసాగర్, శ్రీశైలం రిజర్వాయర్లలో 150 శ.కో.ఘ.లను క్యారీ ఓవర్‌గా నిల్వ చేసుకుని, తరవాతి ఏడాది ఆరంభంలో వినియోగించుకొనే అవకాశం కల్పించింది. నీటిని ఎప్పటికప్పుడు వాడుకోవడం తప్ప తరవాతి సంవత్సరం ఖరీఫ్ ఆరంభానికి వినియోగించుకొన్న దాఖలాలు లేవు. బచావత్ ట్రైబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 శ.కో.ఘ.లు కేటాయిస్తే సరాసరిన ఏటా వెయ్యి శ.కో.ఘ.లు వినియోగించారు. ఇంత ఎక్కువ వాడుకొన్నా కొన్ని ప్రాజెక్టులకు కేటాయింపుల్లో సగమైనా దక్కలేదు. కృష్ణా డెల్టా, కేసీ కాలువ, నాగార్జునసాగర్ ఆయకట్టుకు కేటాయించిన దానికంటే చాలా ఎక్కువ వాడారు. బచావత్ ట్రైబ్యునల్ మిగులు జలాలను వినియోగించుకొనే స్వేచ్ఛ ఇచ్చినా, బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు అనంతరం ఇందులో చాలా మార్పు వచ్చింది. 2013లో బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ తీర్పు మిగులు జలాల స్వభావాన్నే మార్చేసింది. అవార్డులోని క్లాజ్-3లో సరాసరి నీటి లభ్యత తరవాత వచ్చే మిగులు జలాలను వాడుకొనే అవకాశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చింది. సరాసరి నీటిలభ్యత అంటే 2,578 శ.కో.ఘ.లు. ఆపై వచ్చేదేమీ ఉండదు. దీంతో మిగులు జలాలే ప్రశ్నార్థకమయ్యాయి. బచావత్ ట్రైబ్యునల్ 75శాతం నీటి లభ్యత కింద చేసిన కేటాయింపులను కొనసాగిస్తూనే, 65శాతం, సరాసరి నీటిలభ్యత కింద బ్రిజేష్ ట్రైబ్యునల్ కేటాయింపులు చేసింది. 65శాతం నీటిలభ్యత కింద 2,293 శ.కో.ఘ.లు ఉన్నాయని తేల్చి, ఎగువన ఉన్న మహారాష్ట్ర, కర్ణాటకలకు 114 శ.కో.ఘ.లు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 49 శ.కో.ఘ.లు ఇచ్చింది. దీని ప్రకారం 2,130 శ.కో.ఘ.లు తరవాత కాకుండా 2,244 శ.కో.ఘ.లు వచ్చిన తరవాతే ఉమ్మడి ఆంధ్రకు ఇచ్చిన 49 శ.కో.ఘ.లు వస్తాయి. ఇందులో తెలంగాణలోని జూరాలకు తొమ్మిది, ఆంధ్ర



## మిగులు జలాలపై హక్కు ఎవరిది?

ప్రదేశ్‌లోని ఆర్డీఎస్ కుడికాలువకు నాలుగు శ.కో.ఘ.లు ఇచ్చింది. కాబట్టి ఇవి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రానికి ఉంటాయి. ఆరు శ.కో.ఘ.లు పర్యావరణం కోసం. 30 శ.కో.ఘ.లు క్యారీ ఓవర్‌కు ఇచ్చింది. ఈ నీటిలో రెండు రాష్ట్రాలకు వాటా ఉంటుంది. సరాసరి నీటి లభ్యత కింద మరో 285 శ.కో.ఘ.లు ఉన్నాయని తేల్చి ఇందులో ఎగువన ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలకు 140 శ.కో.ఘ.లు కేటాయించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 145 శ.కో.ఘ.లు ఇచ్చింది. ఆంధ్రకు చేసిన కేటాయింపులు 2,433 శ.కో.ఘ.లకు మించి వస్తేనే వస్తాయి. పైగా కర్ణాటకకు అదనంగా చేసిన కేటాయింపు ఆలమట్టిలోనే. సరాసరి కింద ఆంధ్రకు చేసిన కేటాయింపులో 25 శ.కో.ఘ.లు తెలుగుగంగకు. ఇది ఆంధ్రప్రదేశ్‌లో ఉంది కాబట్టి ఆ ప్రాజెక్టుకే వస్తాయి. 120 శ.కో.ఘ.లు శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో క్యారీ ఓవర్ స్టోరేజికి ఇచ్చింది. ఇవి ఎన్నేళ్లకు ఒకసారి వస్తాయో తెలియదు, వచ్చినా రెండు రాష్ట్రాలకు సంబంధించినవి. గతంలో 2,130 శ.కో.ఘ.లకు మించి వచ్చినవన్నీ ఆంధ్రప్రదేశ్‌కే అన్న పరిస్థితి నుంచి 2,433 శ.కో.ఘ.లు మించి వస్తేగాని కృష్ణా బేసిన్‌లో మిగులు జలాల ఆధారంగా చేపట్టిన ప్రాజెక్టులకు నీళ్లు రావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మిగులు జలాల ఆధారంగా 227.5 శ.కో.ఘ.లతో ప్రాజెక్టులు చేపట్టారు. ఇందులో తెలంగాణలోని కల్వకుర్తి, నెట్టెంపాడు, శ్రీశైలం ఎడమగట్టు కాలువ, ఆంధ్రప్రదేశ్‌లోని వెలిగొండ, హంద్రీనీవా, తెలుగుగంగ, గాలేరు-నగరి ప్రాజెక్టులున్నాయి. తెలుగుగంగకు బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ 25 శ.కో.ఘ.లు కేటాయించింది. ఇది పోనూ 202.5 శ.కో.ఘ.లు అవసరం. పునర్విభజన చట్టంలోని 11వ షెడ్యూలులో ఈ ప్రాజెక్టులను అధికారికంగా కేంద్రం గుర్తించి పూర్తి చేయాలని పేర్కొంది. తెలంగాణలోని ప్రాజెక్టులకు 77 శ.కో.ఘ.లు, ఆంధ్రప్రదేశ్‌లోని వాటికి 135.5 శ.కో.ఘ.లు అవసరం. దిగువ రాష్ట్రమా ఎగువ రాష్ట్రమా అనేది లేకుండా 11వ షెడ్యూలులోని ప్రాజెక్టులన్నీ అధికారికంగానే మిగులు జలాలను వినియోగించుకోవడానికి అర్హత ఉన్నవి. కాబట్టి మిగులు జలాలు ఫలానా రాష్ట్రానికే చెందుతాయన్న వాదనకు అర్థం లేదు. అది, లేని మిగులు జలాల గురించి మాట్లాడుకోవడమే అవుతుంది.

## గోదావరిలో...

గోదావరి జల వివాద ట్రైబ్యునల్ 1980 జులై ఏడున అవార్డు ఇచ్చింది. 1975-1980 మధ్య గోదావరి పరివాహక ప్రాంతంలో భాగస్వాములుగా ఉన్న అయిదు రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందాలన్నీ గోదావరి జల వివాద ట్రైబ్యునల్‌లో భాగమయ్యాయి. కృష్ణా బేసిన్‌లో ఇలాంటి ఒప్పందాలు లేవు. ఆయా రాష్ట్రాలు వినిపించిన వాదనలను పరిగణనలోకి తీసుకొని నీటి లభ్యత, అప్పటికే రాష్ట్రాలవారీగా ఉన్న నీటి వినియోగం ఆధారంగా తీర్పు ఇచ్చింది. గోదావరిలో భాగస్వామ్య రాష్ట్రాల మధ్య జరిగిన పది ఒప్పందాల ప్రకారం కేటాయింపులు ఉన్నాయి. మహారాష్ట్రకు 889 శ.కో.ఘ.లు, కర్ణాటకకు 20, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1,173, ఉమ్మడి మధ్యప్రదేశ్‌కు 625, ఒడిశాకు 293 శ.కో.ఘ.లు కేటాయించింది. 75 శాతం నీటి లభ్యత కింద 1,173 శ.కో.ఘ.లు కేటాయించినా భూపాలపట్నం జల విద్యుత్తు ద్వారా విడుదల చేసే నీరు, ఎగువ రాష్ట్రాలు వినియోగించుకోవడం వల్ల పునరుత్పత్తి ద్వారా లభ్యమయ్యేవి కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1,480 శ.కో.ఘ.లు గోదావరిలో అందుబాటులో ఉన్నాయి. రాష్ట్ర పునర్విభజన సందర్భంగా పంపిన నివేదికలో తెలంగాణకు 954 శ.కో.ఘ.లు, ఆంధ్రప్రదేశ్‌కు 526 శ.కో.ఘ.లుగా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న కేటాయింపుల్లో ప్రధానమైనవి గోదావరి డెల్టా, పోలవరం. గోదావరి పరివాహక ప్రాంతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 28,263 చదరపు మైళ్ల విస్తీర్ణం ఉండగా, ఇందులో 22,378 చ.మై. తెలంగాణలో, 5,885 చ.మై. ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. గోదావరిలో లభ్యమయ్యే నీటిలో తెలంగాణలో 456 శ.కో.ఘ.లు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 120 శ.కో.ఘ.లు ఉంది. మిగిలినవి ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశాల నుంచి రావలసిందే. గోదావరి జల వివాద ట్రైబ్యునల్ క్లాజ్ 5బి అనుబంధంలో ఏయే సబ్ బేసిన్‌లో ఎక్కడివరకు మిగులు జలాలను వినియోగించుకోవచ్చో చెప్పింది. శబరి నది నుంచి గోదావరిలో కలిసే నీరు ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ప్రవహిస్తుంది. మిగిలిన అన్ని సబ్ బేసిన్‌లు తెలంగాణలోనే ఉన్నాయి. ట్రైబ్యునల్ ప్రకారం మిగులు జలాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వాడుకోవచ్చంటే దీనర్థం శ్రీరామసాగర్ దిగువన లభ్యమయ్యే నీటిని ఎక్కడా వాడుకోకుండా ధవళేశ్వరం వరకు వదిలేయడం జరిగే పని కాదు. ప్రాణహిత, ఇంద్రావతి అన్నింటికి ఇదే వర్తిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వాడుకోవడానికి అవకాశం ఉన్న ఇవన్నీ పూర్తిగా తెలంగాణ పరిధిలో ఉన్నాయి. ఇక్కడ వినియోగం పోనూ మిగిలినవే కిందికి వెళ్తాయి. ఎగువన మహారాష్ట్రకు ఏ ప్రాజెక్టు వద్ద ఎంత వాడుకోవాలో ట్రైబ్యునల్ పేర్కొన్నా, ఇంకా ఎక్కువ నీటిని వాడుకొనేలా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టింది. వీటిని కేంద్రం పట్టించుకొనే పరిస్థితి లేదు. ట్రైబ్యునల్ లేదా కోర్టు అంటే దశాబ్దాల పాటు తెగవు. ఈ నేపథ్యంలో గోదావరిలో జలాల వినియోగంపై రెండు తెలుగు రాష్ట్రాలు ఓ అంగీకారానికి రావాల్సిన అవసరం ఉంది. మొదట 75 శాతం నీటి లభ్యత కింద నికర జలాల కేటాయింపులు ఉన్న ప్రాజెక్టుల అవసరాలు తీర్చడం, తరవాత మిగులు జలాల వినియోగంపై దృష్టి సారించాలి. నీటి లభ్యత ప్రకారం నికర జలాలు పోను, ఎంత తక్కువ అన్నా 1,500 నుంచి రెండువేల శ.కో.ఘ.లు ఉంటాయి. ఏ ఉపనది నుంచి ఎంత నీరు ఉంది, ఈ జలాల వినియోగానికి చేపట్టిన ప్రాజెక్టులేమిటి, కొత్తవి చేపడితే ఎన్ని రోజుల్లో నీటిని మళ్లించేలా చేపట్టవచ్చు... ఇలా అన్ని అంశాలపై రెండు రాష్ట్రాలు చర్చించి, అంగీకారానికి రావాలి. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకెళ్తేనే ఎక్కువ నీటిని వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుంది.

– ఎం.ఎల్.నరసింహారెడ్డి

# పర్యావరణానికి ప్రజల అండ

ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో బ్రిటన్ ఒకటి. మానవాభివృద్ధి సూచీలో ఎంతో ముందున్న దేశమది. నిరుడు డిసెంబరులో ఒక్కసారిగా అక్కడ నిరసన జ్వాలలు రేగాయి. అందుకు కారణం మారుతున్న వాతావరణ స్థితిగతుల పట్ల ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తంకావడమే. దేశంలో పర్యావరణ ఆత్యయిక స్థితి (క్లైమేట్ ఎమర్జెన్సీ) ప్రకటించాలంటూ సామాన్య ప్రజలు, విద్యార్థులు, ఉద్యమకారులు వేల సంఖ్యలో రోడ్లమీదకు వచ్చారు. బ్రిటన్ పార్లమెంట్‌లో సుదీర్ఘ చర్చ సైతం జరిగింది. తప్పని పరిస్థితిలో ప్రభుత్వం దిగివచ్చి పర్యావరణ ఆత్యయిక స్థితిని ప్రకటించింది. ఆపై ఐర్లాండ్, కెనడా, ఫ్రాన్స్ దేశాలూ ఇదే నిర్ణయం తీసుకున్నాయి. న్యూయార్క్ నగరం సైతం ఇదే స్ఫూర్తిని అందిపుచ్చుకొంది.

ప్రపంచంలో పర్యావరణ ఆత్యయిక స్థితిని ప్రకటించిన మొదటి దేశంగా బ్రిటన్ నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా మారుతున్న వాతావరణ పరిస్థితులను గమనించిన ఐరోపా దేశాలు, ముందుజాగ్రత్త చర్యలు తీసుకోకుంటే భూమిపై భవిష్యత్ తరాల మనుగడ కష్టమని భావించి- 'పర్యావరణ ఆత్యయిక స్థితి'ని ప్రకటిస్తున్నాయి. ప్రపంచంలో సంభవించే విపత్తులకు వాతావరణ మార్పులే కారణమని పలు నివేదికలు స్పష్టం చేస్తున్న తరుణంలో పరిష్కార దిశగా ఒకవైపు ఈ దేశాలు పయనిస్తుంటే, కాలుష్య కారకాలను అత్యధిక స్థాయిలో విడుదల చేస్తున్న చైనా, అమెరికా, భారత్ వంటి దేశాలు మాత్రం మొద్దు నిద్ర పోతున్నాయి. కర్బన ఉద్గారాలను విడుదల చేస్తున్న దేశాల్లో చైనా మొదటి స్థానంలో, అమెరికా, ఐరోపా దేశాలు, భారత్ తరవాతి స్థానాల్లో ఉన్నాయి.

భూ వాతావరణంలో కర్బన ఉద్గారాలను సాధ్యమైనంత మేరకు తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో 2015లో 'పారిస్ ఒప్పందం' కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలను ఈ శతాబ్దంలో రెండు డిగ్రీల సెల్సియస్‌కు మించి పెరగకుండా చూడాలని, వీలైనంత వరకు 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయాలని నిర్ణయించి, 195 దేశాలు ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ప్రస్తుతం విడుదలవుతున్న కర్బన ఉద్గారాలను 2030లోగా సగానికి, 2050 నాటికి పూర్తిగా తగ్గించాలని సంకల్పించాయి. ప్రతి దేశం వాతావరణ పరిస్థితులపై అవగాహన కలిగించడంతో పాటు, పౌరుల్లో చైతన్యం తేవాలని నిర్ణయించాయి. భూతాపానికి కారణమయ్యే కర్బన కారకాల వాడకాన్ని పూర్తిగా తగ్గించి, వాటి స్థానంలో ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని నిర్దేశించుకున్నాయి. దశాబ్దాలుగా వాతావరణంలో 'కార్బన్ డయాక్సైడ్' పేరుకుపోతోంది. దీంతో భూతాపం క్రమంగా పెరుగుతూ ప్రపంచవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తద్వారా వాతావరణ సమతుల్యత దెబ్బతిని, వర్ష నమూనాలు తారుమారవుతూ, వానలు పడే రోజులు తగ్గుతున్నాయి. అమెరికా 'ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (ఈపీఏ)' ప్రకారం పారిశ్రామిక విప్లవాని(1750)కి ముందు 280 'పార్ట్స్ పర్ మిలియన్ (పీపీఎం)'గా ఉన్న కార్బన్ డయాక్సైడ్




## బ్రిటన్ తొలి అడుగు

ప్రస్తుతం 411 పీపీఎమ్‌కు చేరింది. ఏటా దాదాపు మూడు వేలకోట్ల మెట్రిక్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదలవుతోందని అంచనా. కొన్ని దశాబ్దాల క్రితం వాతావరణంలో 0.03 శాతంగా ఉన్న కార్బన్ డయాక్సైడ్ ప్రస్తుతం 0.04 శాతానికి చేరిందని ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్(ఐపీసీసీ) నివేదిక తెలిపింది. ప్రతి కార్బన్ డయాక్సైడ్ అణువు కొన్ని దశాబ్దాలపాటు వాతావరణంలోనే ఉంటుంది. ఉష్ణాన్ని బంధించుకునే స్వభావం ఉన్న కార్బన్ డయాక్సైడ్‌తో పాటు, 'గ్రీన్ హౌస్' వాయువుల ప్రభావంతో భూ ఉపరితలం, సముద్రాలు కూడా వేడెక్కుతున్నాయి.

ప్రకృతి వైపరీత్యాల్లో 91 శాతం వాతావరణ మార్పుల కారణంగానే సంభవిస్తున్నట్లు ఐక్యరాజ్య సమితి నివేదిక స్పష్టం చేస్తోంది. 2006-15 మధ్య కాలంలో వచ్చిన తుపాన్ల కారణంగా దాదాపు 16 వేల మంది చనిపోయినట్లు తెలిపింది. అంతకుముందు దశాబ్దంలో ఈ మరణాల సంఖ్య 13,600. పరిస్థితి ఇలాగే కొనసాగితే 2100 నాటికి ప్రస్తుతం ఉన్న ఉష్ణోగ్రతలకు అదనంగా మూడు నుంచి అయిదు డిగ్రీల సెల్సియస్ వరకు పెరుగుతాయని ప్రపంచ వాతావరణ సంస్థ అంచనా వేసింది. దీనివల్ల మంచు పర్వతాలు కరిగిపోవడంతో పాటు, భీకర తుపాన్లు విరుచుకుపడతాయి. ఈ మార్పులు ప్రజారోగ్యం, జీవనోపాధి, ఆహార భద్రత, నీటి సరఫరాతో పాటు ఆర్థిక ప్రగతిపై తీవ్ర ప్రభావం చూపనున్నట్లు ఐపీసీసీ స్పష్టీకరిస్తోంది.

మన దేశంలో వాతావరణ మార్పులకోసం తీసుకుంటున్న చర్యలు శూన్యమే అని చెప్పవచ్చు. ప్రస్తుతం ఈశాన్య, ఉత్తర భారతంలో భారీ వర్షాలతో జనం అతలాకుతలం అవుతుంటే, దక్షిణ భారతంలో కరవు ఛాయలు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు దేశంలో దాదాపు 44 శాతం ప్రాంతాలు కరవును ఎదుర్కొంటున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా చెన్నై నగరం తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దిల్లీ నగరం ఏడాది క్రితం 'మెడికల్ ఎమర్జెన్సీ' ప్రకటించింది. వీటన్నింటికీ వాతావరణంలో వస్తున్న మార్పులే ప్రధాన కారణం. పెట్రోలు, డీజిల్ వాహనాలకు ప్రత్యామ్నాయాలైన విద్యుత్ వాహనాల వాడకంలో ఇతర దేశాలతో పోలిస్తే భారత్ మూడేళ్లు వెనకబడినట్లు నిపుణులు చెబుతున్నారు. వాతావరణంలో అసమానతలు ఇలాగే కొనసాగితే ప్రపంచంలో సారవంతమైన భూములు సత్తువ కోల్పోయి ఎడారులుగా మారే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 23న అమెరికాలో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో జరగనున్న 'క్లైమేట్ యాక్షన్ సమ్మిట్-2019'లో తీసుకోబోయే నిర్ణయాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సదస్సు తీర్మానాలను భారత్‌లో ఎలా అమలు చేస్తారనేది పరిశీలనాంశం. 1960వ దశకంలో తీసుకొచ్చిన హరిత విప్లవం మాదిరిగానే ఇప్పుడూ హరిత, పారిశ్రామిక విప్లవం తీసుకురావాలని, వెంటనే దేశంలో పర్యావరణ ఆత్యయిక స్థితి ప్రకటించి, భవిష్యత్ కార్యాచరణ ప్రకటించాలని పర్యావరణవేత్తలు కోరుతున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చదనాన్ని పెంచడం, పవన సౌర ఇంధనాలను ప్రోత్సహించడం తక్షణ కర్తవ్యాలు కావాలి.

– అనిల్ కుమార్ లోడి

## ఈనాడు లేఖలు

### తప్పులు దిద్దుకోవాలి

విదేశీ పెట్టుబడిదారులపై విపరీత ఆంక్షలు విధించడం, దేశీయ చిన్నమదుపుదారులకు రక్షణ కరవు కావడం, ప్రయోజనకరం కాని నిబంధనలను చొప్పించడంవల్లే షేర్ మార్కెట్ పునాదులు కదులుతున్నాయి. విదేశీబాండ్లు నష్టదాయకమని ఆర్థికవేత్తలు మొత్తుకుంటున్నారు. రిజర్వు బ్యాంకుపై పెత్తనం మొదలయ్యాకే దేశాభివృద్ధి మందగించడం ఆరంభమైంది. మన్మోహన్ సింగ్ కాలంలో రెండంకెలు దాటిన స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) శాతం ఇప్పుడు 5.8 కి పతనమైంది. 1979నాటి అత్యల్ప జీడీపీ 5.2 శాతంకన్నా ఈ ఏడాది దిగజారినా ఆశ్చర్యం లేదు. పారిశ్రామిక వృద్ధి ఏప్రిల్‌లో 4.3 శాతం ఉంటే మేలో 2.5 శాతానికి, గనుల విభాగంలో 5.1 శాతం నుంచి 3.2 శాతానికి పడిపోయాయి. అందరికీ నష్టం కలిగించే ద్రవ్యోల్బణం బాగా వృద్ధి చెందుతోంది. జీడీపీ లక్ష్యాన్ని ఘనంగా నిర్దేశించుకున్న కేంద్ర ప్రభుత్వం తప్పులను దిద్దుకుని ఆ దిశగా అడుగులు వేయడం అవసరం.

- రావి రామమోహనరావు, బెంగళూరు

### రైతుబంధు అందరికీ ఎప్పుడు?

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి సహాయం కింద సంవత్సరానికి, ఎకరాకు రూ.10 వేలు అందించే రైతుబంధు పథకం రెండేళ్ల క్రితమే అమలులోకి వచ్చింది. మరోవైపు భూరికార్డుల ప్రక్షాళన నత్తనడకన సాగుతోంది. ఫలితంగా ఈ పథకం అర్హులందరినీ చేరలేదు. రికార్డులు పక్కాగా ఉన్నవారికే పథకాన్ని వర్తింపజేస్తున్నారు. రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం, అవినీతి వల్ల రైతులు శిక్ష అనుభవిస్తున్నారు. పట్టాదారు పాసుపుస్తకాల జారీలో తీవ్ర జాప్యంవల్ల ఎందరో కర్షకులు బీమా, కేంద్ర పథకాలను కూడా నష్టపోతున్నారు. భూదస్త్రాల ప్రక్షాళన వేగవంతంగా చేసి, రైతులకు పాసు పుస్తకాలు ఇప్పించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

- తెల్లమళ్ళ ప్రవీణ్‌కుమార్, దండంపల్లి, నల్గొండజిల్లా

## అంతర్యామి

# ఎరుక

ఎల్లప్పుడూ ఉండే 'ఎరుక'- ఆత్మ గుణం. ఆలోచన, ఎరుక ఒకదానికొకటి వ్యతిరేకమైనవి. పరధ్యానం(ఆలోచన) ఉన్నప్పుడు 'ఎరుక' ఉండదు. అంటే, అది అక్కడే ఉంటుంది. కానీ, ఆలోచనా తరంగాలు పుట్టించే మానసిక గోడల మాటున అది మూసుకుపోయి ఉంటుంది. అందువల్ల, అది పని చేయకుండా ఆగిపోతుంది. సూర్యుడున్నంత సేపు వెలుతురు ఉంటుంది. దట్టమైన నల్లని మేఘాలు కమ్ముకున్నప్పుడు అదే వెలుతురు కొంత సేపు తప్పుకొంటుంది. అంత మాత్రాన సూర్యుడక్కడ లేనట్లా? చీకటి పడటం అంటే అర్థం- సూర్యుడు మాయమైపోవడం కాదు కదా! ఆలోచన అనే వలకు చిక్కితే 'ఎరుక' మూత పడుతుంది. ఎల్లవేళలా 'ఎరుక'తోనే ఉంటే ఆలోచన అదృశ్యమవుతుంది. దానర్థం 'ఆలోచన' అనేది పూర్తిగా ఆవిరైపోయి, ఇక ఎప్పటికీ పుట్టదనీ కాదు. అది ఉంటుంది. దానికి ఇష్టమైనప్పుడల్లా, మనిషికి అవసరమైనప్పుడల్లా అది వచ్చిపోతూనే ఉంటుంది. అప్రమత్తమైన 'ఎరుక' అక్కడ కాపలాగా ఉండటం వల్ల 'ఆలోచన'కు అతుక్కోకుండా ఉంటాం. అంటే, తామరాకుపై నీటి బిందువులా జీవించడమని అర్థం. అలా ఉన్నప్పుడే దుఃఖ బాధలు దరిచేరకుండా ఉంటాయి.

'ఎరుక' నేర్చుకునేది కాదు. అది ఎవరో బోధిస్తే వచ్చేదికాదు. అది ఉన్నచోటే ఉంది అని ఇంకొకరు తెలియజేయాలి. అలా తెలిపేది ఒక పుస్తకం కావచ్చు లేదా ఒక గురువు కావచ్చు.

తన వస్తువొకటి దొరకడం లేదని ఒకతను ఇల్లంతా కలియ తిరుగుతున్నాడు. పోయిన చోటుకే మళ్ళీ మళ్ళీ వెళ్లి వెతుకుతున్నాడు. ఇదంతా గమనిస్తున్న ఇంట్లోని వారే ఒకరు, అతడిని అడిగారు- 'దేని కోసం ఆ వెతుకులాట' అని. 'కళ్లజోడు గురించి...' అనగానే- 'అది నీ ముక్కు మీదే ఉంది చూసుకో' అని వెళ్లిపోయారు. ఎందుకలా జరుగుతుంది? 'ఎరుక' లేకపోవడం వల్ల. అది లేకపోవడానికి కారణం- పరధ్యానం. పరధ్యానమంటే ఆలోచనే!

మనిషి తప్ప ప్రకృతిలో ప్రతీది ఎరుకతోనే ఉంటోంది. భూకంపాలు, సునామీల వంటి ప్రకృతి విపత్తులను ఎన్నోగంటల ముందుగానే గ్రహించి- పక్షులు, జంతువులు సురక్షిత ప్రాంతాలకు తరలిపోయి ప్రమాదాల బారి నుంచి తమను తాము కాపాడుకుంటాయి. పశుపక్ష్యాదులకు ఆలోచన చాలా తక్కువ



(అసలు ఆలోచనే ఉండదని అంటారు). కాని, వాటికి ఎరుక ఎంతో ఎక్కువ. అందుకు భిన్నంగా మనిషికి ఆలోచన చాలా ఎక్కువ. ఎరుకే ఎంతో తక్కువ. అతడు నిర్విరామంగా ఆలోచనా ప్రవాహంలో మునకలేస్తూ కొట్టుకుపోతుంటాడు. ఆలోచనే జీవితమనీ అనుకుంటున్నాడు. బతుకు పయనంలో, ఆలోచన అత్యున్నత భాగస్వామి. అది అతి విలువైన సహాయకారి. అది లేకుండా మనిషి మనుగడ ఊహించలేం. జీవితంలో ఆలోచనకే పెద్దపీట వేస్తే మనిషి జీవితం కంప్యూటర్‌లా యాంత్రికమై పోతుంది.

మనిషి తన జీవితాన్ని యంత్రానికి అప్పజెప్పి ఊపిరి పీల్చుకుందామనుకుంటాడు. అలా ఉండటమే స్వేచ్ఛ అని భావిస్తాడు. నియమాలు, నిబంధనలు, పద్ధతులు ఎల్లవేళలా కాపాడతాయని బలంగా నమ్ముతాడు. యంత్రం అనేది కొన్ని సూత్రాలతో నిర్మితమై వాటి ఆధారంగా పనిచేస్తూపోతుంది. అది ఒక పరిధికి, పరిమితికి లోబడే ఉంటుంది. పైగా దానికి జీవం ఉండదు. జీవం లేనిచోట ఎరుక ఉండదు. హద్దు లోపలే ఉన్నటువంటిది, స్పృహలో లేనటువంటిది- కొత్తగా సంభవించే ప్రమాదాన్ని గాని, అంతిమ సత్యాన్నిగాని అది పసిగట్టలేదు, తెలుసుకోలేదు. 'ఆలోచన' దాదాపుగా ఒక కంప్యూటర్ చేసే పని లాంటిదే. 'ఎరుక' దానికి అతీతమైనది. అది మాత్రమే మానవ జన్మ లక్ష్యానికి పూలబాటలు వేసి, బ్రహ్మానందాన్ని బహుమతిగా ఇవ్వగలిగేది!

– మునిమడుగుల రాజారావు

# వసుంధర

వారంతా గిరిజన, గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు... చాలా మందివి రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు... వారిలో చదువుకున్నది ఒకరిద్దరే. అయితేనేం! పట్టుదలతో వారసత్వ కళకు ప్రాణం పోస్తున్నారు... తాజాగా వీరంతా అరకు లోయలోని లలిత కళా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న 'ది మిస్సింగ్ రెయిన్‌బో' అనే జాతీయ స్థాయి ప్రదర్శనలో తమ సత్తా చాటుతున్నారు. ఆ విశేషాలేంటంటే...

## కుంచె పట్టి...

## కళకు కంచె కట్టి!

### బాల్యం నుంచే...




పార్వతీదేవి స్వస్థలం ఝార్ఖండ్‌లోని హజారీబాగ్. ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రమే. చిన్నప్పటి నుంచే ఊళ్లో గోడలపై ఉన్న సొహ్రాయ్ చిత్రాలను ఆసక్తిగా గమనించేది. అది గిరిజన చిత్ర కళ. తల్లి ఆ చిత్రాలను వేస్తుంటే ఎలా గీయాలో ఆమె నుంచి మెలకువలు తెలుసుకునేది. అలా తన 14వ ఏట నుంచే పార్వతి ఈ చిత్రాలు గీయడం ప్రారంభించింది. గ్రామంలో నిర్వహించే సొహ్రాయ్ పోటీల్లో ప్రతిభ చూపేది. అప్పట్లోనే తను వేసిన చిత్రాలను రూ.10 చొప్పున విక్రయించేది. అలా తన నైపుణ్యానికి మెరుగులు దిద్దుకుంటూ కళలో ఒక్కో మెట్టు ఎక్కింది. ప్రస్తుతం ఆమె వేసిన చిత్రాలు ఒక్కొక్కటీ రూ.20 వేల వరకు పలుకుతున్నాయి. అమెరికా, జర్మనీ, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో నిర్వహించిన చిత్ర కళా ప్రదర్శనల్లోనూ పాల్గొని దేశ ఔన్నత్యాన్ని చాటింది. ఇప్పటి వరకు ఆమెను అనేక పురస్కారాలు వరించాయి. సొహ్రాయ్ చిత్రాలను ఇంటి గోడలపై వేస్తే ఆకట్టుకుంటాయంటున్నారు పార్వతీదేవి.

### ఖాళీగా ఉండకుండా...

సుమతీదేవి భగత్‌ది ఛత్తీస్‌గఢ్‌లోని గిరిజన కుటుంబం. తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన ఓరాన్ చిత్రకళలో ఆమె ఆరితేరింది. ఇంట్లో పెద్దలు గీసే చిత్రాలకు మరిన్ని హంగులు జోడించాలని ఎప్పుడూ అనుకునేది. ఓ పక్క వ్యవసాయ పనులు చేస్తూనే మరోపక్క ఈ కళలో




మరింత ప్రావీణ్యం సంపాదించడానికి రకరకాల ప్రయోగాలు చేసేది. పండగలు, ఇతర వేడుకల సమయాల్లో కుటుంబ సభ్యులందరూ సంబరాల్లో మునిగితేలుతుంటే ఆమె మాత్రం చిత్రాలు వేస్తూ తీరిక లేకుండా గడిపేది. ప్రస్తుతం ఒక్కో చిత్రం ధర వెయ్యి నుంచి ఐదు వేల రూపాయల వరకు ఉంటోంది. సుమతి 2018లో జంషెడ్‌పూర్‌లోని టాటా కంపెనీ నుంచి రూ.6 లక్షల ఫెలోషిప్‌నకూ ఎంపికైంది.



### నాన్నతో ఆగిపోవద్దని...

జొన్నలగడ్డ గౌతమిది చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి. ఆమె కుటుంబం తరతరాలుగా కలంకారీ కళని నమ్ముకుంది. దాంతో నాన్న వారసత్వాన్ని తానూ అందిపుచ్చుకుని రాణించాలనుకుంది గౌతమి. దానికనుగుణంగా టెక్స్‌టైల్స్‌లో ఫైన్‌ఆర్ట్స్ కోర్సు పూర్తి




చేసింది. కనుమరుగైపోతున్న కళకు ప్రాణం పోయాలని కలంకారి పరిశోధన, శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. దీనిద్వారా మహిళలకు నైపుణ్యాలను నేర్పిస్తోంది. ఆమె తన ఉత్పత్తుల్ని స్విట్జర్లాండ్, లండన్, జర్మనీ వంటి దేశాలకూ ఎగుమతి చేస్తోంది. దానిద్వారా ఏడాదికి కోటి రూపాయల టర్నోవర్ అందుకుంటోంది.

### ఇంటీరియర్ డిజైనర్‌గా...




మహారాష్ట్రలోని పాల్గర్ జిల్లాకి చెందిన చిత్రగంధ సాగర్‌సుధ... వర్లి పెయింటింగ్‌లో రాణిస్తోంది. ఆమె తండ్రి ఇందులో నిపుణుడు. చిన్నప్పటి నుంచీ ఆయన వేసిన చిత్రాలు చూస్తూ పెరిగింది. ఎప్పటికైనా తండ్రిలా పేరు ప్రఖ్యాతలు సంపాదించాలనుకుంది. దానికి తగ్గట్టే సుధ ఫైన్‌ఆర్ట్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసింది. ఇంటీరియర్ డిజైనింగ్‌కి అనుగుణంగా.... ఆధునిక పద్ధతిలో ఇంటి గోడలపై వర్లీ చిత్రాలను గీయడం మొదలుపెట్టింది. క్రమంగా వాటిలో నైపుణ్యం సాధించింది. దాన్నే ఇక్కడ నమూనాలుగా ప్రదర్శిస్తోంది.




### ఫ్రాన్స్‌లో పాల్గొని...

లెదర్‌తో చిత్రాలు తయారు చేసే తోల్పవకుత్తు కళల్లో ప్రతిభ చూపుతోంది కేరళలోని పాలక్కాడ్‌కు చెందిన పుష్పలత. ఆమె కుటుంబమంతా ఇదే కళని పోషిస్తారు. దాన్నే అనుసరించిన పుష్ప ఇప్పటికే దిల్లీ లలితకళా అకాడమీలో ఫెలోషిప్ సాధించింది. 2015లో ఫ్రాన్స్‌లో నిర్వహించిన మనా ఫెస్టివల్‌లో పాల్గొని అందరి మన్ననలు పొందింది. ఈ కళ మీద ఉన్న అభిమానం, ప్రేమే ఇందులో రాణించేలా చేస్తున్నాయని చెబుతోందామె. పుష్పతో పాటు కేరళకు చెందిన అంబిలి విజయన్ సైతం ఈ చిత్ర ప్రదర్శనలో పాల్గొంటోంది. ఆమె మ్యూరల్ సంప్రదాయ కళలో చిత్రాలు వేస్తోంది. ఇవి రూ.లక్ష వరకూ పలుకుతున్నాయి.

### ఖాళీ సమయాల్లో...

కర్ణాటక, జోగ్‌ఫాల్స్ సమీపంలోని హసువంత గ్రామానికి చెందిన సరస్వతీ ఈశ్వర్ నాయక్ చిత్తారా కళలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఆమె వ్యవసాయ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతోంది. ఖాళీ సమయాల్లో పెళ్లివేడుకల్లో, ఇంటి గోడలు, చీరలు, గొడుగులు, దుపట్టా వంటి వాటిపై చిత్రాలు వేస్తుంది. భర్త స్ఫూర్తితో ఇందులో ప్రావీణ్యం సాధించింది సరస్వతి. ఒక్కో చిత్రాన్ని ఐదువేల రూపాయల్లో విక్రయిస్తోంది.




### చేర్యాల కళతో...

తెలంగాణ సిద్దిపేట జిల్లాలోని చేర్యాలకు చెందిన నాగిళ్ల వనజ చేర్యాల చిత్రకళలో మెలకువలు నేర్చుకుంది. ఆరేళ్ల పాటు అందులో నైపుణ్యాలు పెంచుకుంటూ ముందుకు వెళ్లిందామె. ఇళ్లు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌లలో వేసిన చిత్రాలు వనజకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. గతేడాది




సికింద్రాబాద్‌లో నిర్వహించిన ఓ జాతీయ స్థాయి పోటీల్లో మూడో బహుమతి సాధించి రూ.3 లక్షల నగదు పురస్కారం అందుకుంది. ఈ ఏడాది దిల్లీలో జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో వేసిన చిత్రానికి అవార్డు సొంతం చేసుకుంది. దేశంలో నిర్వహించిన ఎన్నో ప్రదర్శనల్లో పాల్గొంది. ప్రస్తుతం తన పిల్లలకూ ఈ కళను నేర్పే ప్రయత్నంలో ఉంది.

### కళపై మమకారంతో...




తమిళనాడులోని నీలగిరి ప్రాంతానికి చెందిన గిరిజన మహిళలు నల్మారాణి, ఆనంది. వీరు తరతరాలుగా వస్తోన్న తోడా ఎంబ్రాయిడరీని వారసత్వంగా అందిపుచ్చుకున్నారు. చేతి సంచులు, పర్సులు, దుప్పట్లు, ఇతర దుస్తులపై దీనిని అల్లుతారు. స్నేహితులైన వీరిద్దరూ కోరా కాటన్‌పై వివిధ ఆకృతుల్లో వీటిని రూపొందిస్తున్నారు.

– బంగారుబండి అనీల్‌కుమార్, న్యూస్‌టుడే, అరకులోయ



## బ్లాక్ కాఫీలో బోలెడన్ని పోషకాలు

- బ్లాక్ కాఫీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. రోజూ ఉదయం ఒక కప్పు బ్లాక్ కాఫీ తీసుకుంటే మెదడు, నరాల పనితీరు మెరుగుపడటంతో పాటు జ్ఞాపక శక్తి పెరుగుతుంది. వయసుతో పాటు వచ్చే మతిమరుపు సమస్యలూ అదుపులో ఉంటాయి.
- పొద్దున్నే నడక, పరుగుతోపాటు ఇతర వ్యాయామాలు చేసేవారు కప్పు బ్లాక్ కాఫీ తాగడం మంచిది. వ్యాయామాలు చేయడానికి అరగంట ముందు దీన్ని తీసుకుంటే శరీరం, మెదడు ఉత్తేజితమై ఎక్కువ సేపు వ్యాయామం చేయడానికి అవసరమైన శక్తి అందుతుంది. శారీరక శ్రమకు మెదడును సిద్ధం చేస్తుంది.
- బ్లాక్ కాఫీలో ఉండే విటమిన్ బి2, బి3, బి5తో పాటు మాంగనీసు, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు సహజ రోగ నివారిణిగా పనిచేస్తాయి. మధుమేహం, హృదయ సంబంధ వ్యాధులు, కడుపులో మంట వంటివి తగ్గుముఖం పడతాయి.
- బ్లాక్ కాఫీతో డోపమైన్, సెరటోనిన్ వంటి హార్మోన్లు విడుదల అవుతాయి. ఇవి ఒత్తిడి, ఆందోళనలను దూరం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వయసుతో పాటు కనిపించే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి.
- బ్లాక్ కాఫీకి కొవ్వును కరిగించే గుణం ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది బాగా ఉపయోగపడుతుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు ఇది తోడ్పడుతుంది. పంచదార లేకుండా దీన్ని తాగితే... శరీరంలోని వ్యర్థాలు, విషపూరిత బ్యాక్టీరియాల్ని మూత్రంతో పాటు బయటకు పంపుతుంది.
- రోజూ కనీసం రెండు కప్పుల బ్లాక్‌కాఫీ తాగేవారిలో కాలేయ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు 80శాతం మేర తగ్గుతాయని అధ్యయనాలు వెల్లడించాయి. కాలేయ, పెద్దపేగు, రొమ్ము క్యాన్సర్లనూ నివారించవచ్చు.

### నజరానా

టేబుల్ స్పూన్ బేకింగ్ సోడాలో మూడు చుక్కల లెమన్ గ్రాస్ నూనె కలపాలి. దీనిని 350 మి.లీ. మంచి నీటితో కలిపి స్ప్రే డబ్బాలో భద్రపరుచుకోవాలి. ఈ మిశ్రమాన్ని గాల్లో, గోడలపై చల్లితే సువాసన వస్తుంది.

## అతిగా వాడితే అనర్థమే

కొన్ని వస్తువుల్ని ఒక్కోసారి ఏళ్ల తరబడి వాడేస్తుంటాం. అలా చేస్తే అనారోగ్యాలు తప్పకపోవచ్చు. ఇంతకీ అవేంటి? వాటిని ఎప్పుడు మార్చాలి తెలుసుకుందామా?

**తలగడ:** దిండు లేకపోతే నిద్రపట్టదు చాలామందికి. దీన్ని ఏళ్ల తరబడి వాడితే మాత్రం మెడ, తల నొప్పి ఖాయం అంటున్నారు వైద్యులు. దీనిలో ఉండే దూది, ఫోమ్ వంటివి ఎగుడుదిగుడుగా మారి ఈ సమస్యకు కారణం అవుతాయి. రెండేళ్లకోసారైనా వీటిని మార్చాల్సిందే.



**బ్రష్‌లు:** రోజూ పళ్లు తోముకునే బ్రష్ రంగుమారినా, కుచ్చులే ఊడినా, వంకరపోయినా....అలానే వాడేస్తుంటారు చాలామంది. కానీ వీటిని కనీసం మూడు నెలలకోసారైనా మార్చాల్సిందేనట. లేదంటే అవి పళ్లకు హానికరంగా మారతాయి. చిగుళ్లను గాయపరుస్తాయి.

**దువ్వెనలు:** వీటిని ప్రతి పదిరోజులకోసారి శుభ్రం చేయాలి. దానికి వేణ్నీళ్లు వాడాలి. ఏడాదికి మించి ఎక్కువ కాలం వీటిని వాడకూడదు. ఇలా వాడటం వల్ల జుట్టు తెగిపోవడం, మాడుకి గాయాలు కావడం వంటి సమస్యలు ఎదురవుతాయి.

**లో దుస్తులు:** ఇవి ఒంటికి అతుక్కొని ఉండటం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. కనీసం ప్రతి ఆరు నెలలకోసారైనా వీటిని మార్చకపోతే అలర్జీలు వచ్చే ప్రమాదం ఎక్కువట.

కొన్నిసార్లు కట్టుకున్న చీరలు పాతవయ్యాక ఏం చేయాలో తెలియదు. వాటిని పారేయలేక, ఎలా ఉపయోగించాలో తెలియక అల్మారాలో మూలన పెట్టేస్తుంటాం. అలాంటివాటిని బయటకు తీయండి. కాస్త సృజనాత్మకంగా ఆలోచించి... ఇంటికి ఉపయోగపడేలా మార్చుకోండి. ఎలాగంటే...

## పాత చీరలతో సరికొత్తగా!



- **కుషన్ కవర్లుగా...** పాత సిల్కు, చేనేత చీరలు చిరిగిపోతే వీటిని కుషన్ కవర్లుగా మార్చేసుకోవచ్చు. పట్టు చీరల అంచులను కత్తిరించి వాటిని సాదా వస్త్రానికి జత చేసి కుషన్, దిండ్ల కవర్లలా కుట్టి చూడండి. కుదిరితే టేబుల్ కవర్లుగానూ వాడుకోవచ్చు. కొత్తగా ఉంటాయి.



- **పరదాలుగా:** రెండురకాల వస్త్రాలను కలిపి కిటికీలు, తలుపులకు పరదాలుగా వేసుకోవచ్చు. ఇవి మీ ఇంటికి మరింత అందాన్ని తెస్తాయి. ఆసక్తి ఉంటే... పట్టు చీరలను ఫ్రేముల్లో బంధించి గోడలకు అమర్చి చూడండి. ఇంటికి కొత్త కళ వస్తుంది.
- **వెచ్చని బొంతలుగా...** ఇంట్లో వాడకుండా ఉన్న చీరలన్నింటినీ కలిపి బొంతగా కుట్టేయండి. ఇది చూడటానికి అందంగా... కప్పుకుంటే వెచ్చగా ఉంటుంది. ఒకే రంగులో దిండ్ల కవర్లు, బొంత ఉండేలా చూసుకుంటే మీ పడక గది ప్రత్యేకంగా కనిపిస్తుంది.





- **పోట్లీ బ్యాగులుగా:** పాత పట్టు, జరీ చీరలతో చిన్న చిన్న సంచులను తయారుచేయొచ్చు. వీటికి కుందన్‌లు, ముత్యాలు, జరీ తీగలు, రాళ్లు పొదిగితే పెళ్లిళ్లు, వేడుకలకు తీసుకువెళ్లొచ్చు.
- **గాజులుగా...** పట్టుచీరల్లోని అంచుల్ని సన్నగా కత్తిరించి గాజులకు, చెప్పుల పట్టీలకు అతికించొచ్చు. హ్యాండుబ్యాగుకు అడుగున పట్టీలా వేసినా చూడ్డానికి బాగుంటుంది.

## ఎంత చెప్పినా... మాట వినడం లేదు!

? మా బాబుకు పద్నాలుగేళ్లు. తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. చదువుకోవడానికి ఒక ప్రణాళిక పెట్టుకోడు. సమయాన్ని వృథా చేస్తాడు. ఇంతకు ముందు నేను దగ్గరుండి చదివించేదాన్ని. ఇప్పుడు వాడే చదువుకుంటానని అంటున్నాడు. రాత్రి ఎప్పుడో ఓ గంట చదివి పుస్తకాలను పక్కన పడేస్తాడు. నేనెంత ప్రయత్నించినా మా అబ్బాయిని యావరేజ్ (80 - 90 శాతం) నుంచి టాప్ ర్యాంకుకు తీసుకెళ్లలేకపోతున్నా. పిల్లాడిని దారిలోకి ఎలా తీసుకురావాలో తెలియడంలేదు.

– ఓ సోదరి



### డియర్ వసుంధర


డా. మండాది గౌరీదేవి
పిల్లల మానసిక నిపుణురాలు

✔ చిన్నారుల బాగోగులు చూసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత. వాళ్లు బాగా చదవాలి, పద్ధతిగా ఉండాలని కోరుకోవడమూ సహజమే. పిల్లలు ఎక్కువ మార్కులు తెచ్చుకుంటున్నా... మీరు ఆశించినట్లుగా రాలేదని వారిపై ఒత్తిడి తేవడం మంచి పద్ధతి కాదు. వాళ్లను తక్కువ చేసి మాట్లాడటం, ఇతరులతో పోల్చడం సరికాదు. సొంతంగా చదువుకుంటామని వాళ్లు చెబుతున్నా.. నమ్మకపోవడమూ తప్పే. కేవలం మార్కులకోసం వారిపై ఒత్తిడి తీసుకురావడం అసలు మంచిది కాదు. మీరు మీ అబ్బాయి చదువు, మార్కులమీద ఎక్కువగా దృష్టి పెట్టి, ఆందోళన పడుతున్నారని అనిపిస్తోంది. సాధారణంగా పన్నెండేళ్ల లోపు పిల్లలు తల్లిదండ్రులు చెప్పినట్లు చేస్తారు. ఎప్పుడైతే టీనేజీలోకి అడుగుపెడతారో అప్పట్నుంచి ప్రతిదీ సొంతంగా చేయాలని అనుకుంటారు. చదువుతోపాటు వారికి ఇష్టమైన ఇతర అంశాలు నేర్చుకోవాలని, స్నేహితులతో కలిసి చదువుకోవాలని ఆశిస్తారు. ఈ వయసులో వారికి కొంచెం స్వేచ్ఛ, మరికొంచెం మార్గదర్శకం కావాలి. పిల్లలకు ఇష్టమైన, వారికి సంతోషాన్ని ఇచ్చే అంశాలు నేర్చుకునే అవకాశం పెద్దలే కల్పించాలి. లేదంటే వారి నుంచి వ్యతిరేకత మొదలవుతుంది. మీపై గౌరవం, భయంతో చెప్పిన పని చేస్తున్నా తరువాత అంతగా దృష్టిపెట్టరు. ఒత్తిడి వల్ల ఆ అసహనాన్ని మళ్లీ మీపైనే ప్రదర్శిస్తారు. ప్రస్తుతం మీ అబ్బాయి పరిస్థితీ అలాంటిదే.

బాబుకు వచ్చిన మార్కులను చూసి మెచ్చుకోండి కానీ అతిగా స్పందించొద్దు. అతడికి సంగీతం, క్రీడలు వంటి ఇతర వ్యాపకాలపై ఆసక్తి ఉందేమో తెలుసుకోండి. చదువుపై దృష్టి పెడుతూనే తన అభిరుచులకు ఖాళీ సమయాన్ని కేటాయించుకోమని చెప్పాలి. అలా కాకుండా చదువు మీదే దృష్టి పెట్టమని పదేపదే చెప్పడం వల్ల ఒత్తిడికి లోనై చివరకు మీ మాట పూర్తిగా వినడం మానేసే ప్రమాదం ఉంది. బాబు మీ కుటుంబ సభ్యుల్లో ఎవరి మాట వింటాడో వారిచేతే చెప్పించండి. అర్థం చేసుకోగలుగుతాడు. మీకూ ఆందోళన తగ్గుతుంది. మీరు లక్ష్యాలు నిర్దేశించకుండా... తనంతట తానే స్వయంగా లక్ష్యాలు పెట్టుకునేలా ప్రోత్సహించండి. సానుకూల దృక్పథంతోనే మీ అబ్బాయిలో మార్పు తేగలుగుతారు.

